సాక్షి పల్నాడు

శుక్రవారం, 7, జూలై, 2023



దుర్గమ్మ సన్నిధిలో

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బి. ముత్యాలనాయుడు గురువారం ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు.



శివుని సేవలో హైకోర్టు జడ్జి

పెదకాకాని: భ్రమరాంబ మల్లేశ్వర స్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుప్పల వెంకటరమణ గురువారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం లభించింది.



నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

విజయవాడ: ఎయిర్ పోర్ట్ కారిడార్ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. గురువారం పనులను పరిశీలించారు.

న్యూస్‌రీల్


సాహస అవార్డుల దరఖాస్తుకు నేడు ఆఖరుతేదీ

నరసరావుపేట ఈస్ట్: జాతీయ సాహస అవార్డులకు విశేష ప్రతిభ కనబరిచిన భారతీయ పౌరుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు స్టెప్ సీఈఓ ఎస్.పల్లవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా మంత్రిత్వశాఖ టెన్సింగ్ నార్కే జాతీయ సాహస అవార్డులకు 2020, 2021, 2022 సంవత్సరాలలో భూమి, ఆకాశం, సముద్రాలు, ఇతర లైఫ్ అచీవ్‌మెంట్ ప్రతిభ కనబరిచిన వ్యక్తులు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ఆసక్తి గల వ్యక్తులు అవార్డ్స్.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఈనెల 7వ తేదీలోగా నమోదు చేసుకొని రెండు కాపీలను తమ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. వివరాలకు 0863-2234176 నంబరులో సంప్రదించాలని సూచించారు.

రేపు ఎన్జీరంగా వర్సిటీలో రైతు దినోత్సవం

గుంటూరు రూరల్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈనెల 8న వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా రైతు దినోత్సవం నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లాం ఫాం వ్యవసాయ పరిశోధన స్థానంలో ఈ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 519.40 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ఎస్‌ఎల్‌బీసీకి 900 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్‌కు 900 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 808.90 అడుగుల వద్ద ఉంది.

170 మందికి స్కూల్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి

గుంటూరు ఎడ్యుకేషన్: ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వివిధ సబ్జెక్టుల వారీగా 170 మంది ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి పొందారు. పాత బస్టాండ్ సెంటర్లోని జిల్లా పరీక్షా భవన్‌లో డీఈఓ పి.శైలజ అధ్యక్షతన రెండు రోజుల పాటు జరిగిన ఉద్యోగోన్నతుల కౌన్సెలింగ్ గురువారం ముగిసింది. గురువారం స్కూల్ అసిస్టెంట్ విభాగంలో ఇంగ్లిష్-46, బయాలాజికల్ సైన్స్-43, గణితం-56, ఫిజికల్ సైన్స్-25 పోస్టుల చొప్పున సీనియార్టీ ప్రాతిపదికన అర్హులైన ఉపాధ్యాయులతో భర్తీ చేశారు. కాగా రెండు రోజుల పాటు జరిగిన ఉద్యోగోన్నతుల కౌన్సెలింగ్ ద్వారా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 244 స్కూల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేశారు. కౌన్సెలింగ్ ప్రక్రియలో డీఈఓ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ నిర్మలారాణి, సీనియర్ హెచ్‌ఎంలు ఆవుల తిరుమలేష్, రమేష్, ప్రసాద్, ఉర్దూ డీఐ షేక్ ఖాసిం, ఐటీ సెల్ సిబ్బంది శివనాగేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

యార్డులో 46,698 బస్తాల మిర్చి విక్రయం



కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు గురువారం 44,367 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 46,698 బస్తాల అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.9,500 నుంచి రూ.24,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.9,500 నుంచి రూ.26,000 వరకు పలికింది. ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాలుకు రూ.10,000 నుంచి 23,500 వరకు ధర లభించింది. ఏసీ ప్రత్యేక రకాల మిర్చికి రూ.11,500 నుంచి రూ.25,000 వరకు ధర పలికింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.14,000 వరకు ధర లభించింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 14,519 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో గురువారం క్వింటా నిమ్మకాయల కనిష్ట ధర రూ.1,000, గరిష్ట ధర రూ.2,500, మోడల్ ధర రూ.1,500 వరకు పలికింది.

భవిత 'ప్రశస్త్'మై..

ప్రత్యేకావసరాలు కలిగిన పిల్లలకు వరం

- వివరాల నమోదుకు యాప్
- ప్రతి విద్యార్థి స్క్రీనింగ్‌కు దోహదం
- పాఠశాలలో ఏడు భవిత కేంద్రాలు విలీనం
- పల్నాడు జిల్లాలో 28 కేంద్రాలు



భవిత కేంద్రంలో అక్షరాలు దిద్దుతున్న ప్రత్యేక అవసరాల పిల్లలు

సత్తెనపల్లి: ప్రత్యేకావసరాలు గల పిల్లల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. పలు పథకాలను ప్రవేశపెడుతున్నా పూర్తి స్థాయిలో వారికి అందడం లేదు. వారి ఆధార్ కార్డులో జనన తేదీలు, పేరు, చిరునామా వంటి వివరాల్లో తప్పులు ఉండటం, బ్యాంకు ఖాతా లావాదేవీలు లేకపోవడం, రేషన్ కార్డు, ఆధార్ కార్డుల్లో తప్పులు, లింక్ చేయక పోవడం తదితర కారణాలతో సాయం పొందలేని పరిస్థితి ఉంది. దీనిని అధిగమించేందుకు ప్రత్యేకావసరాల పిల్లలను గుర్తించి, వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ఎన్‌సీఈఆర్టీ 'ప్రశస్త్' యాప్‌ను సర్కారు రూపొందించింది.

పల్నాడు జిల్లాలో 28 కేంద్రాలు

ప్రత్యేకావసరాలు గల బాలలకు వివిధ పరికరాల సాయంతో శిక్షణ ఇచ్చేందుకు భవిత కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిని ఏపీ సమగ్ర శిక్ష ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్ పథకం ద్వారా నిర్వహిస్తున్నారు. పల్నాడు జిల్లాలో 28 మండలాలకు మండలానికి ఒకటి చొప్పున మొత్తం 28 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒక్కో కేంద్రంలో ఇద్దరు చొప్పున ఐఈఆర్టీలు ఉండాల్సి ఉంది. 56 మంది ఐఈఆర్టీలకు 19 ఖాళీలు ఉన్నాయి. ప్రాథమిక, మాధ్యమిక స్థాయిలో ఒకటి నుంచి పదో తరగతి వరకు 3,745 మంది పిల్లలు ఉన్నారు. వీరిలో భవిత కేంద్రాల్లో 394 మంది వరకు స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ సేవలు పొందుతున్నారు.

అర్హులకు ప్రయోజనం చేకూర్చేందుకు..

గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించడంలో అధికారులు, సిబ్బంది విఫలమవుతున్నారు. ఇంటి వద్ద శిక్షణ పొందే పిల్లలకు విద్య, ప్రభుత్వ పథకాల లబ్ధి సైతం అందిస్తున్నారు. ఇంటి వద్ద శిక్షణ పొందే వారికి మరింత ప్రయోజనం చేకూరాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 'ప్రశస్త్' యాప్‌ను తీసుకువచ్చింది.



ప్రశస్త్ యాప్

21 రకాల వైకల్యాల నమోదు

ప్రశస్త్ యాప్‌లో పిల్లల వివరాల నమోదుకు సిబ్బంది సిద్ధమవుతున్నారు. వైకల్యాలను గుర్తించేందుకు 63 ప్రశ్నలను రూపొందించారు. 2016 దివ్యాంగుల సవరణ చట్టం ప్రకారం 21 రకాల వైకల్యాల గుర్తింపునకు ప్రశస్త్ యాప్ ఉపయోగపడుతుంది. భవిత కేంద్రాల్లో ఐఈఆర్టీలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని ప్రత్యేక విద్యాబోధకులు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. 1995 దివ్యాంగుల సవరణ చట్టం ప్రకారం ఏడు రకాల వైకల్యాలను మాత్రమే గుర్తించేవారు. ప్రస్తుతం 21 రకాల వైకల్యాలను గుర్తించనున్నారు.

జిల్లాలో 7 కేంద్రాలు విలీనం

పల్నాడు జిల్లాలో 28 మండలాల్లో 28 భవిత కేంద్రాలు ఉన్నాయి. వీటిల్లో 394 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ చిన్నారులకు విద్యాబోధనతోపాటు వారికి అవసరమైన ఫిజియోథెరపీ, స్పీచ్‌థెరపీ, హియరింగ్ థెరపీతోపాటు వివిధ రకాలైన చికిత్సలు అందిస్తున్నారు. భవిత కేంద్రాలకు వస్తున్న చిన్నారులను మరింతగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. జిల్లాలో 28 భవితా కేంద్రాలు ఉండగా వీటిలో 9 సొంత భవనాల్లో ఉన్నాయి. సత్తెనపల్లి, చిలకలూరిపేట భవనాలు పాఠశాలల ప్రాంగణంలోనే ఉండటంతో వాటిని అక్కడే ఉంచారు. నరసరావుపేట, వినుకొండ, గురజాల, మాచర్ల, పిడుగురాళ్ళ, అచ్చంపేట, ఈపూరులోని ఏడు భవిత కేంద్రాలను సమీప పాఠశాలల్లో విలీనం చేశారు. దీంతో సాధారణ విద్యార్థులతో వీరు కలిసి మెలిసి ఉండేలా చర్యలు చేపట్టారు. అలా చేయడం వల్ల పిల్లలు శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందుతారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మానసిక స్థిరత్వం పెరుగుతుంది



ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ఏడు భవిత కేంద్రాలను సమీప పాఠశాలలో విలీనం చేశాం. ప్రత్యేక తరగతులు ఇక నుంచి పాఠశాలల్లోనే చేపడతాం. దీని వల్ల వారిలో మానసిక స్థిరత్వం పెరుగుతుంది. ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో లోపాలను గుర్తించేందుకు ప్రశస్త్ యాప్ దోహదపడుతుంది. జిల్లాలోని భవిత కేంద్రాల్లో ఐఈఆర్టీలు, పాఠశాలల్లోని ప్రత్యేక బోధకులతోపాటు ఉపాధ్యాయులంతా ప్రశస్త్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ప్రతి విద్యార్థినీ స్క్రీనింగ్ చేయాలి. వారిని గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేసి పిల్లలకు సకాలంలో శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రభుత్వ పథకాలు పొందే వీలుంటుంది.

– జి.మల్లికార్జున, ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్ జిల్లా కో–ఆర్డినేటర్, పల్నాడు

గుర్తించాల్సిన లక్షణాలు ఇవే ..

దృష్టి లోపం, తక్కువ దృష్టి, వినికిడి, భాషణం, శారీరక (చలన) వైకల్యం, మేథో(మానసిక) వైకల్యం, నిర్దిష్ట అభ్యసన వైకల్యం, మస్తిష్క మెదడు పక్షవాతం (సెరిబ్రల్ పాల్సీ), ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్, బహుళ వైకల్యం, లెప్రసీ బాధితులు, మరుగుజ్జు తనం, దీర్ఘకాలిక నరాల సమస్యలు, కండరాల క్షీణత, బహుళ నాడీ వ్యవస్థలో బలహీనత, మానసిక రుగ్మత, యాసిడ్ దాడి బాధితులు, థలసేమియా, హిమోఫీలియా (రక్తం గడ్డకట్టని స్థితి), సికిల్ సెల్ వ్యాధి (కొడవలి కణ రక్తహీనత) వంటి వాటిని గుర్తించి యాప్‌లో నమోదు చేస్తారు.

జీజీహెచ్‌లో తొలి బైపాస్ సర్జరీ విజయవంతం



కిషోర్‌కు పండ్లు అందజేస్తున్న జీజీహెచ్ వైద్యులు

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో పేదలకు ఉచితంగా గుండె బైపాస్ సర్జరీలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన గుండె బైపాస్ సర్జరీల ఆవశ్యకతను గుర్తించి తిరిగి ప్రారంభించేలా చేసింది. అందులో భాగంగా తొలిగా గతనెల 26న గుంటూరు ఏటీఅగ్రహారం 4వ లైనుకు చెందిన న్యాయవాది కొరివి కిషోర్‌కు డాక్టర్ ఆళ్ల గోపాలకృష్ణ గోఖలే ఆధ్వర్యంలో సహృదయ ట్రస్టు సహకారంతో విజయవంతంగా బైపాస్ సర్జరీ జరిగింది. కిషోర్ కోలుకోవడంతో గురువారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు.

సీఎంకు, గోఖలేకు, మంత్రి రజినికి రుణపడి ఉంటా

ఎనిమిది నెలలుగా గుండె సమస్యతో పలు ఆస్పత్రులు తిరిగా. రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నా రూ.3 లక్షల వరకు భరించాలన్నారు. డాక్టర్ ఆళ్ల గోపాలకృష్ణ గోఖలే గుంటూరు జీజీహెచ్‌లో బైపాస్ సర్జరీ చేస్తున్నారన్న విషయం తెలుసుకుని ఆస్పత్రి సూపరింటిండెంట్‌ను కలిసి సమస్య వివరించా. గుండె శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ చంద్రకుమార్, డాక్టర్ విజయలక్ష్మి సూచనతో గతనెల 20న డాక్టర్ గోఖలేను కలిసి పరిస్థితి వివరించా. ఆయన వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నాకు ఉచితంగా గతనెల 26న బైపాస్ సర్జరీ చేశారు. జీజీహెచ్‌లో గుండె ఆపరేషన్లు తిరిగి మొదలయ్యేలా చర్యలు చేపట్టిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినికి కృతజ్ఞతలు. డాక్టర్ గోఖలేకు ధన్యవాదాలు. వీరికి జీవితాంతం రుణపడి ఉంటా. రక్తపు బ్యాగులు ఉచితంగా అందజేసిన రెడ్‌క్రాస్ చైర్మన్ రామచంద్రరాజుకు కృతజ్ఞతలు.

– బైపాస్ సర్జరీ చేయించుకున్న కొరివి కిషోర్‌కుమార్

జగ్జీవన్‌రామ్ ఆశయాల సాధనకు కృషి



కొల్లూరులో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రి మేరుగ నాగార్జున

మంత్రి మేరుగ నాగార్జున

కొల్లూరు : మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున చెప్పారు. గురువారం జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా కొల్లూరు ఎస్సీ ఏరియాలోని ఆయన విగ్రహానికి మంత్రి మేరుగ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ వెనకబాటుతనాన్ని పారదోలాలన్న లక్ష్యంతో జగ్జీవన్‌రామ్ రాజీలేని పోరాటాలు చేసి ఎన్నో విజయాలను సాధించారని కొనియాడారు. తొలుత జగ్జీవన్‌రామ్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు బుల్లా నవరత్నం, ఇంటూరి ప్రవీణ్, సుగ్గున అశోక్, అమిరిశెట్టి శ్రీధర్, వేమూరు మార్కెట్‌యార్డు చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, వైఎస్సార్ సీపీ నాయకులు కూచిపూడి మోషే, చిలక ప్రకాశం, ఆళ్లమూడి మధు, ఘంట శివ రంగారావు, అయిల సుబ్బారావు, నర్ర బుల్లిబాబు, బొర్ర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి తగాదాలతోనే ముగ్గురి హత్య

- ఘాతుకంలో తండ్రీకొడుకుల పాత్ర
- దర్యాప్తు అధికారిగా డీఎస్పీ ఆదినారాయణ నియామకం
- ధూళిపాళ్లలోని ఘటనా స్థలాలను పరిశీలించిన ఎస్పీ రవిశంకర్‌రెడ్డి
- శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు



హత్యా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, చిత్రంలో డీఎస్పీ ఆదినారాయణ

సత్తెనపల్లి: ధూళిపాళ్లలో ఒకే కుంటుబానికి చెందిన ముగ్గురి హత్యకు ఆస్తి తగాదాలే ముఖ్య కారణమని పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి చెప్పారు. ధూళిపాళ్ల గ్రామంలో బుధవారం హత్యలు జరిగిన స్థలాలను గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసు వివరాలు వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం.. ధూళిపాళ్ల గ్రామానికి చెందిన పెద్ద మీరా సాహెబ్, చిన్న మీరా సాహెబ్ అన్నదమ్ములు. వీరి పిల్లలకు మధ్య ఉన్న ఆస్తి తగాదాల నేపథ్యంలో ఈ హత్యలు జరిగాయి. పెద్ద మీరా సాహెబ్ కుమారుడు ఖాసింకు చిన్న మీరా సాహెబ్ కుమారుడు రహిమాన్ రూ.5 వేలు ఇచ్చాడు. ఈ నగదు గురించి రహిమాన్ ఖాసింను గట్టిగా నిలదీశాడు. వీరి మధ్య గతంలో ఉన్న ఆస్తి తగాదాలను మనసులో పెట్టుకొని, వారిని చంపితే మిగిలిన ఆస్తి కూడా తమకే వస్తుందన్న దురుద్దేశంతో ఖాసిం తన కుమారుడు జాకీర్ సాయంతో బుధవారం ఉదయం 11:30 గంటల సమయంలో రహిమాన్‌ను హత్య చేశాడు. తర్వాత ఖాసిం తన కుమారుడు జాకీర్‌తో కలిసి ధూళిపాళ్లలోని తన బాబాయ్ ఇంటికి వెళ్లి ఇంట్లో ఉన్న బాబాయ్ భార్య రహిమూన్‌ను, ఆమె కుమార్తె మాలింబిని అతి కిరాతకంగా మారణాయుధాలతో దాడి చేసి హత మార్చాడు.

సమగ్ర దర్యాప్తుకు చర్యలు

ఈ మూడు హత్యలకు సంబంధించి సమగ్ర దర్యాప్తునకు సత్తెనపల్లి డీఎస్పీ బి.ఆదినారాయణని ప్రత్యేక అధికారిగా నియమించినట్టు ఎస్పీ వెల్లడించారు. త్వరగా నిందితులను అరెస్టు చేసి దర్యాప్తు పూర్తి చేసి, నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కేసు దర్యాప్తుపై స్పష్టమైన ఆదేశాలిచ్చామని పేర్కొన్నారు. మూడు హత్యల నేపథ్యంలో ధూళిపాళ్ల గ్రామంలో ఎటువంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి సూచించారు. సమావేశంలో సత్తెనపల్లి డీఎస్పీ బి.ఆదినారాయణ, ఎస్బీ సీఐ ప్రభాకర్, సత్తెనపల్లి రూరల్ సీఐ కోటేశ్వరరావు, సత్తెనపల్లి టౌన్ సీఐ యు.శోభన్ బాబు, సత్తెనపల్లి రూరల్ ఎస్ఐ ఆవుల బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రా'ధాన్యం'పై పైత్యం

ప్రభుత్వంపై 'పచ్చ'బురద

- అన్నదాతలకు అండగా సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం
- మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు
- పదిరోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ
- దళారుల బెడదకు చెక్
- నేరుగా కొనుగోలు కేంద్రాలకు వెళ్లి అమ్ముకొనే వెసులుబాటు
- అయినా బురదజల్లుతున్న పచ్చ పత్రికలు
- తప్పుడు రాతలపై కర్షకాగ్రహం

సాక్షి ప్రతినిధి,బాపట్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్నదాతల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తోంది. రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చింది. సబ్సిడీ విత్తనాలు, ఎరువులు అందించడంతోపాటు మద్దతు ధరకు పంట ఉత్పత్తులు కొని అండగా నిలుస్తోంది. ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోతే ఎప్పటికప్పుడు పరిహారం, పంటల బీమా నగదు రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. ఇంతచేస్తున్నా పచ్చపత్రికలు ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నాయి. తాజాగా ధాన్యం కొనుగోళ్లపైనా పైత్యం ప్రదర్శించాయి. ధాన్యం కొనుగోళ్లు మొక్కుబడిగా జరుగుతున్నాయని, నగదు జమ కావడం లేదని తప్పుడు కథనాలు రాశాయి. ఫలితంగా రైతుల్లో అభాసుపాలయ్యాయి. తమ ధాన్యాన్ని వెళ్లిన వెంటనే కొంటున్నారని, పది రోజులు తిరక్కుండానే నగదు జమవుతోందని రైతులే చెబుతున్నారు. ఎల్లో మీడియా విషపు రాతలపై ధ్వజమెత్తుతున్నారు.

ధాన్యం కొనుగోళ్లు ఇలా..

బాపట్ల జిల్లాలో ఖరీఫ్, రబీలలో ధాన్యాన్ని 142 ఆర్‌బీకేల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఖరీఫ్‌లో 1,40,000 మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యం కాగా, 10,876 మంది రైతుల నుంచి 78,333.670 టన్నులు కొన్నది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వరికోత తరువాత ధాన్యాన్ని కుప్పలుగా వేస్తారు. పైగా ఈ ప్రాంతంలో ఎక్కువగా బీపీటీ 5204 రకం ధాన్యం పండించారు. బయట మార్కెట్‌లో బీపీటీ 5204 రకానికి ధర ఎక్కువగా ఉండడంతో ఆ ధరకు రైతులు ధాన్యం అమ్ముకున్నారు. రబీలో 50 వేల మెట్రిక్ టన్నులు సేకరించాల్సి ఉండగా 6,437 మంది రైతుల వద్ద నుంచి 38,676 మెట్రిక్‌టన్నులు ప్రభుత్వం సేకరించింది. మొత్తం రూ.79.65 కోట్లు చెల్లించాల్సి ఉండగా, రూ.78.86 కోట్లు చెల్లించారు. మిగిలిన రైతులకు బ్యాంక్‌లో ఎన్‌పీసీఐ లింకు కాకపోవడం వల్ల జమ ఆలస్యమైంది. ఇంకా రూ.79 లక్షలే చెల్లించాలి. ఎక్కువ మంది రైతులకు పది రోజుల్లోపే నగదు జమ జరిగింది. ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం రబీలో ఏప్రిల్ 20 నుంచి జూన్ 26 వరకూ ధాన్యం కొనుగోలు చేశారు. జూన్ 26న కొన్న ధాన్యానికీ జూలై ఒకటికల్లా నగదు రైతుల ఖాతాల్లో జమ చేశారు.

ఐదురోజుల్లో జమ



నేను పండించిన ధాన్యాన్ని గ్రామంలోని రైతుభరోసా కేంద్రం ద్వారా ఫిబ్రవరి 20న అమ్మా. ధాన్యాన్ని అమర్తలూరులోని రైస్‌మిల్‌కు చేర్చాలని ఆర్‌బీకే సిబ్బంది సూచించారు. 53 క్వింటాళ్లు అదే మిల్లుకు తరలించాను. అలాగే ఫిబ్రవరి 18న ముత్తాయపాలెం ఆర్‌బీకే ద్వారా బాపట్లలోని వెంకటేశ్వర రైస్‌మిల్‌కు 54 క్వింటాళ్లు తరలించాను. ధాన్యం తోలిన ఐదు రోజుల్లోనే ఫిబ్రవరి 23న ధాన్యం తాలూకు రూ.2,20,420, రవాణా ఖర్చుల కింద రూ. 2,750 మొత్తం రూ. 2,23,170 నా ఖాతాలో జమయ్యాయి. చాలా సంతోషంగా ఉంది.

– అంగిరేకుల సుబ్బారావు, ముత్తాయపాలెం

సంతోషంగా ఉంది



నాకున్న మూడెకరాల పొలంలో వరి సాగుచేశా. 96 బస్తాల దిగుబడి వచ్చింది. పిన్నిబోయినవారిపాలెం రైతుభరోసా కేంద్రం ద్వారా విక్రయించా. ఆర్‌బీకే సిబ్బంది సూచనల మేరకు బాపట్ల పట్టణంలోని రైస్ ట్రేడర్స్‌కు ఫిబ్రవరి 17న ధాన్యం తరలించా. ఫిబ్రవరి 22న నా అకౌంట్‌లో ధాన్యం తాలూకు రూ.1,47,840, రవాణా ఖర్చుల కింద రూ. 1,630 మొత్తం రూ. 1,49,470 నగదు జమ చేశారు. గత ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నగదు త్వరగా చెల్లించేవారు కాదు. ఇప్పుడు రోజుల వ్యవధిలోనే డబ్బులు జమయ్యాయి. సంతోషంగా ఉంది.

– మద్దిబోయిన రామకృష్ణ, పిన్నిబోయినవారిపాలెం

వీరిద్దరికే కాదు.. ఆర్‌బీకేల ద్వారా ధాన్యం అమ్మిన అందరికీ రోజుల వ్యవధిలోనే డబ్బులు జమయ్యాయి. ఫలితంగా అన్నదాతలు సంతోషంగా ఉన్నారు. అయినా పచ్చపత్రికలు ప్రభుత్వంపై బురదజల్లుతున్నాయి.

వారంలోనే నగదు జమ



జిల్లాలో ధాన్యం అమ్మిన రైతులకు ప్రభుత్వం వెంటనే నగదు చెల్లించింది. రబీలో 6,437 మంది రైతుల నుంచి 38676.36 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొన్నాం. వారికి మొత్తం రూ. 79.65 కోట్లు చెల్లించాల్సి ఉండగా మొత్తం రూ.78.86 కోట్లు చెల్లించాం.

–వి.శ్రీలక్ష్మి, జిల్లా పౌర సరఫరాలశాఖ మేనేజర్

ఎస్సీ, ఎస్టీలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ బాలూనాయక్

నరసరావుపేట: ప్రభుత్వం అందించే వడ్డీలేని రుణాలు, సబ్సిడీలను ఉపయోగించుకొని ఎస్సీ, ఎస్టీలు అభివృద్ధి పథంలో పయనించాలని డీఆర్‌డీఏ పీడీ బాలూనాయక్ కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో నవోదయంకు దరఖాస్తు చేసుకున్న వారికి బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 14 నిర్వహించే జాబ్‌మేళాను నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీలు ఉపయోగించుకోవాలని సూచించారు. జిల్లా పరిశ్రమల శాఖ జిల్లా అధికారి పి.వెంకటేశ్వరావు, ఉద్యానశాఖ జిల్లా అధికారి బీజే బెన్నీ, నవోదయం నోడల్ ఆఫీసర్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సంజీవరావు, డీఆర్‌డీఏ డీపీఎం హనుమాన్‌నాయక్, పీఎంఎఫ్ఎంఇ సల్మా హాజరై పలు విషయాలపై అవగాహన కల్పించారు.

దరి చేరిన 'కానుక'

- గుంటూరు జిల్లాలో 91 శాతం పూర్తయిన జేవీకే కిట్ల పంపిణీ
- జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు: 1,095
- విద్యార్థుల సంఖ్య: 1,16,430
- ఇప్పటి వరకు కిట్లు అందుకున్న విద్యార్థులు: 1,05,703
- మిగిలిన విద్యార్థులకు సైతం పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్న కిట్లు



విద్యార్థులకు జేవీకే కిట్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే గిరిధర్ (ఫైల్)

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు జగనన్న విద్యాకానుక స్టూడెంట్ కిట్ల పంపిణీ ప్రక్రియ దాదాపుగా పూర్తయింది. గత నెల 12న పాఠశాలలు పునఃప్రారంభమైనప్పటి నుంచి జిల్లావ్యాప్తంగా 17 మండలాల వారీగా విద్యార్థులకు జేవీకే కిట్ల పంపిణీ తీరు, తెన్నులపై విద్యాశాఖ, సమగ్రశిక్ష అధికారులు ప్రతి రోజూ సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుంచి డేటా తెప్పించుకుంటున్నారు. జిల్లాలోని 1,038 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1,16,430 మంది విద్యార్థులకు గానూ ఇప్పటివరకు 1,05,703 మంది విద్యార్థులు జేవీకే కిట్లు అందుకున్నారు. పాఠశాలకు రెగ్యులర్‌గా హాజరవుతున్న విద్యార్థులకు కిట్లు సక్రమంగానే పంపిణీ చేయగా, గైర్హాజరైన విద్యార్థులకు పంపిణీ చేయడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ విధంగా జిల్లాలో జేవీకే కిట్ల పంపిణీ 91 శాతం పూర్తయింది. పాఠశాలలు తెరువకముందే విద్యార్థులకు పైసా ఖర్చు లేకుండా ఉచితంగా పంపిణీ చేసేందుకు ఉద్దేశించిన జేవీకే కిట్లకు సంబంధించిన సామగ్రినికి సిద్ధం చేసిన ప్రభుత్వం వాటిని ఎప్పటికప్పుడు మండలస్టాక్ పాయింట్లకు సరఫరా చేయించి, కిట్లు రూపంలో సిద్ధం చేయించింది.

10 రకాల సామగ్రి ఉచితం..

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, బడుగు, బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులకు సకల వసతులతో ఆధునిక విద్యను అందిస్తున్న ప్రభుత్వం ఒక్కోటి రూ.2500 విలువ కలిగిన జేవీకే కిట్ ద్వారా 10 రకాల సామగ్రి ఉచితంగా అందజేస్తోంది. బ్యాగులు, యూనిఫాం, బూట్లు, సాక్సులు, బెల్టుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా ఎంతో ముందు చూపుతో ఖర్చు చేస్తున్న ప్రతి పైసా సద్వినియోగం కావాలనే ఉద్దేశంతో మూడంచెల క్వాలిటీ చెకప్ విధానం ద్వారా పూర్తి నాణ్యత కలిగిన సామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేసింది.

పేరెంట్ బయోమెట్రిక్ అథెంటిఫికేషన్ 70 శాతం పూర్తి

పాఠశాలల వారీగా ఎన్‌రోల్‌మెంట్ ఆధారంగా కిట్లు పంపిన ప్రభుత్వం వాటిని విద్యార్థులకు అందించేందుకు పకడ్బందీగా చర్యలు చేపడుతోంది. ఎక్కడా దుర్వినియోగానికి తావు లేకుండా ప్రతి ఒక్క విద్యార్థికి కిట్ అందజేసిన తరువాత విద్యార్థి తల్లి, సంరక్షుల నుంచి పాఠశాలల్లోనే బయోమెట్రిక్ అథంటిఫికేషన్ నమోదు చేయిస్తున్నారు. తద్వారా ప్రభుత్వం అందజేసిన జేవీకే కిట్‌ను భద్రపర్చడం, జాగ్రత్తగా చూసుకోవడంపై తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించేలా చర్యలు చేపట్టారు. జిల్లాలో ఇప్పటి వరకు 91 శాతం మేరకు పంపిణీ పూర్తవగా, పేరెంట్ బయోమెట్రిక్ అథెంటిఫికేషన్ 70 శాతం పూర్తయింది. మిగిలిన విద్యార్థులకు సైతం పంపిణీ చేసేందుకు సిద్ధంగా కిట్లను ఉంచారు.

నాణ్యత లేని బ్యాగులు తిప్పి పంపుతున్నాం..

పాఠశాలల్లో జేవీకే కిట్ల పంపిణీ తుది దశకు చేరుకుంది. ప్రతి ఒక్క విద్యార్థికి కిట్ అందజేస్తున్నాం. బూట్ల సైజులో తేడాటున్నచోట వాటిని ఆయా పాఠశాలల నుంచి వెనక్కు తెప్పిస్తున్నాం. అదే విధంగా పాడైన బ్యాగులను సైతం వెనక్కి తెప్పించి, సరఫరాదారులకు పంపి, తిరిగి మంచి బ్యాగులను తెప్పించేందుకు ఏర్పాట్లు చేశాం.

– జి.విజయలక్ష్మి, ఏపీసీ, సమగ్రశిక్ష, గుంటూరు

ఎస్సీల శ్మశానవాటికలో ఆక్రమణలు తొలగింపు

ఎస్సీ కమిషన్ చైర్మన్ రాకతో కదిలిన అధికారులు



శ్మశానవాటికలో ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

కారెంపూడి: రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ ఆదేశాల మేరకు అధికారులు కదిలారు. ఎస్సీల శ్మశానవాటికలో ఆక్రమణలు తొలగించారు. ఆక్రమణలకు గురైన స్థానిక దాచేపల్లి వెళ్లే మార్గంలో ఆర్అండ్‌బీ రహదారి పక్కన ఉన్న ఎస్సీల శ్మశాన వాటిక స్థలాన్ని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం.విక్టర్ ప్రసాద్ గురువారం రాత్రి పరిశీలించారు. శ్మశానవాటిక ఆక్రమణకు గురైందని కారెంపూడికి చెందిన ఎస్సీలు రాష్ట్ర కమిషన్ ఆఫీస్‌కు వచ్చి ఫిర్యాదు చేశారన్నారు. అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. చైర్మన్ ఆదేశాల మేరకు జేసీబీ తీసుకొచ్చి ఆక్రమణలు తొలగించారు. ఎస్సీల శ్మశానవాటిక స్థలం 1.66 ఎకరాలుందని ఆ స్థలం చుట్టూ కంచె వేసి శ్మశానవాటిక స్థలంగా తెలిపే బోర్డులు చుట్టూ ఏర్పాటు చేసి కమిషనర్ ఆఫీస్‌కు పంపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎస్సీల శ్మశానవాటికల పరిరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2022 సెప్టెంబర్‌లో సర్క్యులర్ జారీ చేశారని తెలిపారు. దీని ప్రకారం ఎస్సీల స్థలాలు, శ్మశాన స్థలాలను ఆక్రమించే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టే వీలుందన్నారు. కారెంపూడిలో కూడా శ్మశాన స్థలం ఆక్రమణకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు. గురజాల ఆర్డీఓ కె అద్దెయ్య, సీఐ డి జయకుమార్, తహసీల్దార్ జి శ్రీనివాస్ తదితరులున్నారు. చైర్మన్ వెంట మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాల్వ రవి, ముట్లూరు విజయ్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని మహిళ మృతి

చీరాల: లాడ్జిలో గుర్తు తెలియని ఓ మహిళ మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాలు.. బుధవారం రాత్రి 216 జాతీయ రహదారిలోని లాడ్జిలో ఓ మహిళ, ఒక వ్యక్తి గదిని అద్దెకు తీసుకున్నారు. అతడు గురువారం ఉదయం వెళ్లిపోగా ఆమె మాత్రం గదిలోనే ఉంది. మధ్యాహ్నం ఆమె ఒక్కసారిగా గది నుంచి బయటకు వచ్చి గుండెనొప్పిగా ఉందని తనను హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని లాడ్జి సిబ్బందితో చెప్పింది. ఆమెను చీరాల ఏరియా వైద్యశాలకు తరలించగా మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు ప్రతి సోమవారం, శుక్రవారం

WANTED
Fresher / Experienced
BDS DOCTORS
To work at our Guntur & Bangalore Branches
Offers Best Package
Dr. Kiran's SMILE GROUP of Dental Hospitals Pvt Ltd
Andhra Pradesh | Karnataka | Kuwait
Contact 9866164447
md.smiledentalgroup@gmail.com

రైలు ఢీకొని వ్యక్తి మృతి

చీరాలరూరల్: రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి గురువారం మృతి చెందినట్లు జీఆర్పీ ఎస్సై సీహెచ్ కొండయ్య తెలిపారు. చీరాల–వేటపాలెం రైల్వేస్టేషన్ల మధ్య డౌన్‌లైన్‌లో గుర్తు తెలియని వ్యక్తి రైలు ఢీకొని మృతి చెందాడనే సమాచారం అందిందని చెప్పారు. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా మృతదేహం వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పోలీస్‌స్టేషన్ ఎదుట వివాహిత ఆందోళన



పోలీస్‌స్టేషన్ ముందు బైఠాయించిన మహిళ

చీరాల: గృహహింస కేసులో పోలీసులు తనకు న్యాయం చేయడం లేదంటూ ఓ వివాహిత ఆందోళన చేసింది. చీరాల విఠల్ నగర్‌కు చెందిన ఉప్పుచెర్ల అరుణ గురువారం మధ్యాహ్నం చీరాల ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ముందు బైఠాయించింది. బాధితురాలి వివరాల మేరకు.. విఠల్‌నగర్‌కు చెందిన ఉప్పుచెర్ల అరుణ, బాబూరావులకు 12 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక పాప. ఆడపిల్ల పుట్టిందని తరచూ వేధిస్తున్నాడని, తనను వదిలేసి వేరో వివాహం చేసుకున్నాడని అరుణ తెలిపింది. గతంలో ఈ విషయమై ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఆ కేసు కోర్టులో నడుస్తోందని తెలిపింది. గత నెలలో కోర్టు వాయిదాకు ఇరువురు హాజరు కాగా, తనపై కేసు పెట్టడం వలన తాను ఇబ్బంది పడుతున్నానని, చంపుతానని బెదిరిస్తున్నాడని వాపోయింది. జిల్లా ఎస్పీకి స్పందనలో అర్జీ పెట్టుకున్నా న్యాయం జరగడం లేదని వాపోయింది. తన భర్త, తిరుపతమ్మ కలిసి వేధిస్తున్నారని, తన సమస్య పరిష్కరించకుంటే ఆత్మహత్యే శరణ్యమంటూ పెట్రోలు బాటిల్ వెంట తెచ్చుకుంది. దీంతో పోలీసులు ఆమె చేతిలోని పెట్రోలు సీసాను లాక్కొన్నారు. సీఐ మల్లికార్జునరావును వివరణ కోరగా భార్యాభర్తల మధ్య ఉన్న కేసు కోర్టులో ఉందని, కొన్ని రోజుల క్రితం తిరుపతమ్మ అరుణ ఇంటికి వచ్చి బెదిరించిందని గురువారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామన్నారు.

WALK-IN-INTERVIEW
ఆర్.ఆర్ రిసార్ట్స్ & డెవలపర్స్‌లో పనిచేయుటకు మంచి వాక్చాతుర్యం కలిగి అనుభవం వున్న ❖ లేడీ రిసెప్షనిస్ట్ ❖ MBA/ డిగ్రీ అర్హత కలిగి మార్కెటింగ్ రంగంలో మంచి అనుభవం కలిగిన PROs వెంటనే కావలెను.
అర్హత, అనుభవమును బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
ఆసక్తిగల అభ్యర్థులు ది.09-07-2023, ఆదివారం ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల మధ్య ఇంటర్వ్యూలకు హాజరుకాగలరు.
ఆర్.ఆర్ రిసార్ట్స్ & డెవలపర్స్
16/3, అరండల్‌పేట, గుంటూరు. సెల్: 98668 33383

జగనన్న మార్ట్ నిర్వహణ భేష్

మెప్మా పీడీ నారాయణ

అద్దంకి: జగనన్న మార్ట్ నిర్వహణ చాలా బాగుందని మెప్మా పీడీ పీవీ నారాయణ ప్రశంసించారు. అద్దంకిలో ఆయన గురువారం జగనన్న మార్టును తనిఖీ చేశారు. సరుకులు కొనుగోలు చేస్తున్న మహిళల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. పీడీ మాట్లాడుతూ తక్కువ ధరలకు నిత్యావసర వస్తువులు జగనన్న మార్టులో లభిస్తున్నాయన్నారు. అద్దంకి పరిసర ప్రాంత ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తరువాత మెప్మా భవనంలో ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. బుక్ కీపింగ్, తలసరి నివేదికలు, సంఘ సమావేశాలు, హౌసింగ్, ఆసరా, చేయూత, జగనన్న తోడు కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆయా కార్యక్రమాల్లో అద్దంకి మెప్మా సిబ్బంది ముందంజలో ఉండాలన్నారు. అధికారులను సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో పీఎం ఫణికుమారి, ఆర్పీలు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

PARAMEDICAL

■ ప్రభుత్వ గుర్తింపు కలిగిన పారామెడికల్ డిప్లొమా కోర్సులకు 2023-2024 సం॥నకు అడ్మిషన్లు జరుగుచున్నవి. DMLT (మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ) DOA (ఆప్తాల్మిక్ అసిస్టెంటు), DRGA (రేడియోగ్రాఫిక్ టెక్నీషియన్) స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు. పరమేశ్వరి కాలేజ్ ఆఫ్ పారామెడికల్ సైన్సెస్, ఒంగోలు. ✆ 72075 55686, 96408 24225

REAL ESTATE

FLAT FOR SALE

■ వర్ధినివాస్ : ఇన్నర్ రింగ్‌రోడ్డు రైల్వే గేటు దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2 BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 38.50 లక్షలకే అమ్మబడును. ఫోన్: 98481 10543, 70936 09070

LAND FOR SALE

■ పల్నాడు జిల్లా – మాచర్ల SKBR కాలేజి వెనుక జగనన్న కాలని ఆనుకొని రెండు రోడ్ల ఫేసింగ్ గల 2 ఎ॥ 08 సెంట్లు రిజిస్ట్రేషన్ పొలం అమ్మబడును. సంప్ర: 9848359150

TOLET COMMERCIAL

■ Tolet for Shops/ Banks/ Offices/ Ground Floor. East Facing, North East (with Good Interiors @ Prime Area) 13/2 Arundalpet, Guntur. 84640 10865

SERVICES

DOCUMENT MISSING

■ శాతపూడి గురవయ్య S/o (లేటు) గురవయ్య వయస్సు 36 సం॥లు, నివాసము పనసతోట, నరసరావుపేట టౌన్, పల్నాడు జిల్లా అనునేను మా ఇంటివద్దనుండి బైక్‌పై జిరాక్స్ నిమిత్తం వెళ్లుచుండగా దారిలో ఉన్న డాక్యుమెంట్స్ పోయినవి. డాక్యుమెంట్స్ నెం॥12910/2012, 1859/2010, 7842/2004, 419/2008, 412/2008, 575/1997 గల డాక్యుమెంట్స్ పోయినవి ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెం.కు సంప్ర: 95428 36217

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

■ బంగారము బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 81818 97978

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి ఈరోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ (100% జెన్యూన్) ✆ 945 945 3338

WANTED

■ శ్రీరామ్‌చిట్స్ ఇండియా ప్రై॥లి॥ గుంటూరు, చిలకలూరిపేట, మంగళగిరి, తెనాలి, బాపట్ల, రేపల్లె, పొన్నూరు, ఫిరంగిపురం, చెరుకుపల్లి, నరసరావుపేట, పిడుగురాళ్ళ, సత్తెనపల్లి, వినుకొండ, మాచర్ల,దాచేపల్లి & గుంటూరు రూరల్ ఏరియాలలో వర్క్ చేయుటకు ట్రైనీ ఎగ్జిక్యూటివ్ కావలెను. Qul: MBA, Age 35సం॥ లోపు. జీతం:18000+ అలెవెన్సులు ✆ 9100042855, 9847224124

■ B.Sc / M.Sc Micro Biology candidates required at micro lab, micro biology lab work. Sal:15000 on wards ✆ 6309377807

■ గుంటూరు, విద్యానగర్, పుల్లడిగుంట, పేరేచర్ల. సెక్యూరిటీ గార్డ్స్ అర్జంటుగా కావలెను. 12గం॥ డ్యూటీ. ఆకర్షణీయమైన జీతంకలదు ✆ 7386585946, 7386743684

■ చిలకలూరిపేటలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్ వైజర్స్ కావలెను. అ:ఇంటర్, డిగ్రీ, 12గం॥-18000. వ:25-45సం॥లోపు. స్పిన్నింగ్ మిల్‌లో అనుభవం గలవారికి ప్రాధాన్యత ✆ 9502087373

■ వెంటనే కావలెను. Ltd కంపెనీల్లో రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, కం॥ఆపరేటర్స్, అకౌంటెంట్స్, సూ॥ వైజర్స్,ఆఫీస్‌ఎగ్జిక్యూటివ్స్,మేనేజర్స్, ITI ఆల్ ట్రేడ్స్, హెల్పర్స్.Q:10th-PG.సం॥ 7993976590

■ కనీసం 5సం॥ అకౌంట్స్ విభాగంలో అనుభవం కలిగిన అకౌంటెంట్స్ కావలెను. తులసి సీడ్స్ అరండల్‌పేట 4/5 గుంటూరు hr.manager@gmail.com ✆ 9133642223, 9666111347

■ Wanted Analysts, Qual: Any Graduation and preferably 30 WPM Typing Speed. Attractive Salary Package. Interested Candidates can walk in interview from 10.30AM on all weekdays at Apex Solutions Ltd. Contact on 9392757696, 9392757686

■ GNT సిటీలోని ప్రముఖ బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు వెయిటర్లు, క్లీనర్లు వంట మాస్టర్లు P/T కావలెను. భోజన వసతి సౌకర్యం కలదు ✆ 9160820819, 9581277188

■ తెనాలి మరియు గుంటూరు Meesho లాజిస్టిక్‌లో పనిచేయుటకు టూవీలర్ కలిగిన డెలివరీ బాయ్స్ కావలెను. జీ: 20000-25000 ✆ 8978022224, 7386214432

■ పెదకాకానిలోని టుబాకో కంపెనీ నందు పనిచేయుటకు హెవీడ్రైవింగ్ లైసెన్స్ గల లారీ డ్రైవర్లు కావలెను. పెదకాకాని పరిసర ప్రాంతాలలో వారికి ప్రాధాన్యత ✆ 9301830688, 7659028880

■ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్ డిస్ట్రిబ్యూషన్ మేనేజర్స్ ఇన్సూరెన్స్ మేనేజర్స్ కావలెను. P/T వర్క్ ఫ్రమ్ హోమ్, ఫిక్స్‌డ్ శాలరీ+ఇన్‌సెంటివ్స్ మార్కెటింగ్ & రిటైర్డ్ పర్సన్స్‌కి ప్రాధాన్యత. 9849839400

■ నరసరావుపేట ఆయుర్వేద మందుల తయారీ కంపెనీలో పనిచేయుటకు స్త్రీలు కావలెను. విద్యార్హత నియమము లేదు. మందులు మార్కెట్ చేయుటకు రిప్రజెంటేటివ్ కావలెను. 94414 72217

■ జాబ్స్ : డైలీ పేమెంట్ 400/- మార్కెటింగ్ బాయ్స్ కావలెను, సెక్యూరిటీ గార్డులు, ఆయాలు, టెలీకాలర్లు కావలెను. ✆ 89853 83633 / 89855 97933

■ ప్రముఖ సంస్థ మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 88854 86421.

■ Vicks & Tide Company నందు పని చేయుటకు రేపల్లె, బాపట్ల, సత్తెనపల్లి, నరసరావుపేటలలో బ్రాంచ్ మేనేజర్, డెలివరి బాయ్స్, మర్చండైజర్స్ కావలెను. బాపట్ల, గురజాలలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 82973 12348, 97051 23436, 95812 34504

■ Wanted Experienced Dedicated Teachers to teach 3rd to 7th (Maths & Social). GKR High School, A.T.Agraharam, Patabhipuram, GNT. Ph : 98850 28725, 99591 27256

■ నరసరావుపేట: ప్రముఖ అగ్రికల్చర్ ఇంప్లిమెంట్ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ & జూనియర్ అకౌంటెంట్ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఫోన్ : 7447374474

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100 మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కృష్ణా, పశ్చిమ గోదావరి టెస్ట్ మ్యాచ్ డ్రా



సాయితేజ, పశ్చిమ గోదావరి



చిన్నా, కృష్ణా జట్టు

నరసరావుపేట ఈస్ట్: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏసీఏ ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న అండర్–19 బాలుర టెస్ట్ మ్యాచ్‌లో భాగంగా పశ్చిమ గోదావరి, కృష్ణా జట్ల మధ్య జరిగిన మూడు రోజుల మ్యాచ్ డ్రాగా ముగిసింది. బుధవారం రెండో రోజు నాటి ఓవర్ నైట్ స్కోర్ ఆరు వికెట్ల నష్టానికి 236 పరుగులతో గురువారం బ్యాటింగ్ ప్రారంభించిన కృష్ణా జట్టు 326 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులోని హనుమ 53, నిఖిల్ 45 పరుగులు సాధించించారు. పశ్చిమ గోదావరి జట్టు బౌలర్ సాయితేజ ఐదు వికెట్లు సాధించాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పశ్చిమ గోదావరి జట్టు 195 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులోని రేవంత్‌నాగ్ 51, సూర్యనాగ్ 43 పరుగులు సాధించించారు. కృష్ణా జట్టు బౌలర్ చిన్నా ఐదు వికెట్లు, గీత్ మూడు, యోచన్ రెండు వికెట్లు సాధించారు. మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యత సాధించిన కృష్ణా జట్టుకు మూడు పాయింట్లు, పశ్చిమ గోదావరికి ఒక పాయింట్ లభించాయి. మ్యాచ్‌ను ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యుడు కె.వి. పురుషోత్తమరావు, గ్రౌండ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.సీతాపతిరావు పర్యవేక్షించారు.

రోగులకు ఆప్త'మిత్రులు'గా ఉండాలి

గుంటూరు మెడికల్: రోగులకు ఆప్తమిత్రులుగా ఉండాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. జీజీహెచ్ అత్యవసర విభాగంలో గురువారం ఆరోగ్యమిత్ర కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అత్యవసర విభాగంలో రోగులకు కనపడకుండా కౌంటర్ ఉండటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులకు కనపడకుండా ఉంటే రోగులకు ఎలా సేవలు అందిస్తారంటూ ఆరోగ్యమిత్రను ప్రశ్నించారు. రోగిని సొంత మనిషిలా చూసుకోవాలన్నారు. అందుకు విరుద్ధంగా పని చేస్తున్నట్లు జీజీహెచ్‌లో కనిపిస్తోందని, ఆరోగ్య మిత్రల పద్ధతుల్ని మార్చుకోవాలని ఆయన సూచించారు. ఆసుపత్రిలో పని చేయడం ఇష్టం లేకపోతే వెళ్లిపోదామని..తనకు ఇష్టం కాబట్టే ఇక్కడ ఉద్యోగం చేస్తున్నానని వెల్లడించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని, ఇందుకోసం వందల కోట్ల రూపాయల్ని ఖర్చు పెడుతున్నట్లు వెల్లడించారు. మనిషికి వచ్చే ప్రతి జబ్బు ఆరోగ్యశ్రీ కిందకు వస్తోందని, రూపాయి ఖర్చు లేకుండా రోగికి వైద్యం అందించే బాధ్యత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ తీసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కలల్ని ఆరోగ్యమిత్రలు సాకారం చేయాలని సూపరింటెండెంట్ చెప్పారు.

ఏటీఎం కార్డు ఏ మార్చి నగదు చోరీ

మార్టూరు: ఓ నిరక్షరాస్యుడిని నమ్మించి అతని ఏటీఎం కార్డును మార్చి నగదు మాయం చేశాడు ఓ దుండగుడు. ఈ ఘటన గురువారం మార్టూరులో జరిగింది. ఎస్సై కె కమలాకర్ వివరాల మేరకు.. చిమ్మిరిబండ ఎస్సీ కాలనీకి చెందిన దుడ్డు పుల్లారావు స్థానిక కూరగాయల మార్కెట్లో గుమస్తాగా పనిచేస్తున్నాడు. పుల్లారావు నగదు కోసం స్థానిక ఎస్‌బీఐ సెంటర్లోని ఏటీఎంకు గురువారం మధ్యాహ్నం వెళ్లాడు. అక్కడ ఉన్న అపరిచిత యువకుడికి తన ఏటీఎం కార్డు ఇచ్చి నగదు డ్రా చేసి ఇవ్వమని కోరగా ఆ యువకుడు నగదు కోసం ప్రయత్నించినట్లు నటించి ఏటీఎంలో నగదు లేదని చెప్పాడు. ఈక్రమంలో కార్డు పుల్లారావు కార్డు బదులు మరో ఏటీఎం కార్డును అతని చేతిలో పెట్టి వెళ్లిపోయాడు. కొంతసేపటికి పుల్లారావు సెల్‌ఫోన్‌కు తన బ్యాంకు ఖాతా నుంచి రూ.33 వేలు డ్రా చేసినట్లు మెసేజ్ రావడంతో కంగారుపడి బ్యాంకులో సంప్రదించాడు. పుల్లారావు వద్ద ఉన్న ఏటీఎం కార్డు మార్చిడి జరిగిన విషయం అధికారులు వివరించారు. ఈ క్రమంలో పుల్లారావు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అత్యుత్తమ నాక్ గ్రేడ్ సాధనే లక్ష్యం

ఏఎన్‌యూ: యూనివర్సిటీకి అత్యుత్తమ నాక్ గ్రేడ్ సాధనే లక్ష్యంగా సమష్టిగా కృషి చేయాలని వీసీ ఆచార్య పి. రాజశేఖర్ అన్నారు. త్వరలో నాక్ బృందం పర్యటన నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లపై యూనివర్సిటీ అధ్యాపకులతో గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ సమర్థతకు నాక్‌గ్రేడ్ కొలమానం అనే విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. ఏఎన్‌యూలో అంతర్జాతీయ మౌలిక వసతులు ఉన్నాయని, వాటితోపాటు విద్య, బోధన, పరిశోధనాంశాల్ని నాక్ బృందానికి సమర్పిస్తే మంచి ఫలితం ఉంటుందని తెలిపారు. నాక్‌కు సమర్పించాల్సిన ఎస్ఎస్ఆర్(సెల్ఫ్ స్టడీ రిపోర్ట్) రూపకల్పనకు అవసరమైన సమాచారాన్ని ఆయా విభాగాధిపతులు, అధ్యాపకులు సంబంధిత విభాగానికి అందజేయాలని ఆదేశించారు. ఆయా విభాగాల్ని నాక్ బృందం సందర్శనకు సిద్ధం చేయాలని విభాగాధిపతులకు చెప్పారు. అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు సమష్టిగా ముందుకు సాగితే నాక్ గ్రేడ్ సాధనలో అనుకున్న లక్ష్యాన్ని తప్పకుండా సాధించగలుగుతామని తెలిపారు. నాక్ బృందం పర్యటన ఏర్పాట్లను పరిశీలించేందుకు తాను ఇప్పటికే పలుమార్లు ఆయా విభాగాల్లో పర్యటించానని తెలిపారు.

కెనరా బ్యాంక్ Canara Bank
తెనాలి I బ్రాంచ్ (0774)
బోస్‌పేట, తెనాలి-522202. గుంటూరు జిల్లా.
✆ 08644-228596, మొబైల్: 8331015702

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

[illegible]

ఈ-వేలం తేదీ & సమయం: 11-08-2023, ఉ॥ 10.30 గం.లకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్ / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, తెనాలి బ్రాంచ్ అకౌంట్ నెం: 209272434, IFSC Code: CNRB0000774 వారికి తేది 10.08.2023 సా. 4.00 గం॥ల లోపుగా చెల్లించవలెను.

[illegible]

రిజర్వు ధర: రూ. 1,40,16,000/- ధరావత్తు సొమ్ము: రూ. 14,01,600/-

ఆస్తి నెం-2: మెషినరీకి సంబంధించిన వివరములు.

No	Description	Qty.	No.	Description	Qty.
1	Drier with Accessories	1 Set	11	Fan	1
2	Elevators in Dryer Section	11	12	Roller	1
3	Rollers	2	13	Sortex Machine	1
4	Round Sieves	2	14	Screw Compressor with Receiver and Dryer and Pipelines	1 Set
5	Trough	1	15	Blower	1
6	Fan	1	16	Machinery Supporting Structure, Platform, Staircase etc	1 Set
7	Water Trough	1	17	Electrical Motors, Cables, Control Panels etc	1 Set
8	Elevators	10	18	Miscellaneous Machinery	1 Set
9	Round Sieve	1			
10	Sieves	2			

రిజర్వు ధర: రూ. 40,50,000/ ధరావత్తు సొమ్ము: రూ. 4,05,000/

www.canarabank.com ... ఫోన్ నెం: 08644-228596, 8331015702.
... వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ... మొబైల్: 9948182222.

తేది: 01.07.2023, ప్రదేశం: తెనాలి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

SBI
స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్-2
బ్రాంచ్ చిరునామా: 1వ అంతస్తు, డి.నం. 3-4-1013/ఏ, CAC, TSRTC బస్ స్టేషన్ కాచిగూడ, హైదరాబాద్.

అనుబంధం - IV A
(రూల్ 8 (6)కు నిబంధనలు చూడండి)
ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) కి నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు చార్జ్‌చేసిన/ తనఖాపెట్టిన చర మరియు స్థిరాస్తుల అమ్మకం.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన చర/ స్థిరాస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనంలోకి తీసుకోబడినవని, అవి మెసర్స్ సుప్రజ టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇంతకుముందు మెసర్స్ GSR టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్), ప్రాతినిధ్యంవహించు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అన్నె నరేంద్ర కుమార్, 3-28-48, 6వ లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు-522006 (ఆం.ప్ర.). నమోదిత కార్యాలయం మరియు ఫ్యాక్టరీ: నడింపాలెం శివారు, తుమ్మలపాలెం గ్రామపంచాయతీ, ప్రత్తిపాడు మండలం, గుంటూరు-522019 (ఆం.ప్ర.) గ్యారంటార్లు/ తనఖాదార్లు: 1) శ్రీ అన్నె నరేంద్ర కుమార్ తండ్రి శ్రీ కృష్ణమూర్తి, ఫ్లాట్ నం.102, EMGEE మేనర్, జయప్రదాంబ డిగ్రీ కాలేజి ప్రక్కన, సదాశివనగర్, 5వ లైన్, గుంటూరు, ఆం.ప్ర., 2) శ్రీమతి అన్నె హేమ సుధారాణి భర్త శ్రీ అన్నె నరేంద్ర కుమార్, ఫ్లాట్ నం.102, EMGEE మేనర్, జయప్రదాంబ డిగ్రీ కాలేజి ప్రక్కన, సదాశివనగర్, 5వ లైన్, గుంటూరు, ఆం.ప్ర., 3) శ్రీ జి. శ్రీనివాస రావు తండ్రి శ్రీ పూర్ణచంద్రరావు, 3-28-48, 6వ లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు-522006 (ఆం.ప్ర.), 4) శ్రీమతి గుంటుపల్లి పద్మజ భర్త శ్రీ జి. శ్రీనివాస రావు, 3-28-48, 6వ లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు-522006 (ఆం.ప్ర.), 5) శ్రీమతి గుంటుపల్లి పద్మావతి భర్త శ్రీ పూర్ణచంద్రరావు, 3-28-48, 6వ లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు-522006 (ఆం.ప్ర.), 6) శ్రీ ఎస్. వేణుగోపాల్ రావు తండ్రి శ్రీ రంగనాయకులు, 16-11-740/A/B/1, గడ్డిఅన్నారం, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ మరియు 7) శ్రీ గుంటుపల్లి నాగ రాఘవేంద్రరావు తండ్రి శ్రీ సీతారామయ్య, 3-28-48, 6వ లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు-522006 (ఆం.ప్ర.) వారి నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయి 16.10.2019 నాటికి మొత్తం రూ.22,36,92,734.64/-(ఇరవై రెండు కోట్ల ముప్పై ఆరు లక్షల తొంభై రెండు వేల ఏడు వందల ముప్పై నాలుగు రూపాయల అరవై నాలుగు పైసలు మాత్రమే) + 17.10.2019 నుండి వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు, ఏవేని చెల్లింపులు చేస్తే అవి తగ్గించి రాబట్టుకొనుటకు సదరు ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికన 31.07.2023న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత/గ్యారంటార్లు/తనఖాదారులకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరణ, రిజర్వు ధర, డిపాజిట్ చేయవలసిన బయానా, వేలం తేది మరియు సమయాలు మరియు బిడ్ ఇంక్రిమెంట్ మొత్తాలు దిగువ పేర్కొనబడినవి:

1. ఆస్తి ఐడి: SBIN200009111952

A) డాక్యుమెంట్ నం.2946/2011 తేది:06-04-2011 ప్రకారం నమోదైన శ్రీ అన్నె నరేంద్ర కుమార్‌కు చెందిన, గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, చిలకలూరిపేట ఉప జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ, పురుషోత్తంపట్నం గ్రామం వద్ద గల డి.నం.లు 384/1C & 384/1D కలిగిన ఎ.1.00 సెంట్లు లేదా 0.405 హెక్టార్ల విస్తీర్ణం గల మార్పు చేయబడిన భూమి యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: విడదల శివ భూమి, దక్షిణం: బైర నాగేశ్వరరావు భూమి, తూర్పు: బైర జయపతి భూమి, పశ్చిమం: అచ్చుకోల చెన్నకేశవులు భూమి.

B) డాక్యుమెంట్ నం.4490/2006 తేది:03-10-2006 ప్రకారం నమోదైన శ్రీ అన్నె నరేంద్ర కుమార్‌కు చెందిన, గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, చిలకలూరిపేట ఉప జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ, పురుషోత్తంపట్నం గ్రామం వద్ద గల డి.నం.లు .383/2A, 383/2C1, 383/2C2 మరియు 383/2C3 కలిగిన ఎ.2.85 సెంట్ల విస్తీర్ణం గల మార్పు చేయబడిన భూమి యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: దేవిరెడ్డి రామచంద్రుడు మరియు తోట కోటేశ్వరరావు భూమి, దక్షిణం: అచ్చుకోల చెన్నకేశవులు మరియు ఇతరుల భూమి, తూర్పు: విడదల సాంబశివరావు మరియు ఇతరుల భూమి, పశ్చిమం: పొలిమేర డొంక.

(RDO నరసరావుపేట వద్ద నమోదైన ప్రొసీడింగ్స్ నం.D.Dis.7966/2013-A తేది: 14-11-2013 ప్రకారం మొత్తం ఎ.3.85 సెంట్ల భూమిలో ఎ.3.76 సెంట్ల వ్యవసాయ భూమి వ్యవసాయేతర భూమిగా మార్చుచేయబడింది).

రిజర్వు ధర: రూ.1,62,00,000/-, బయానా: రూ.16,20,000/-, వేలం తేది: 31.07.2023
వేలం సమయం: ఉ.11.00 గం. నుండి మ.12.00 గం., బిడ్ ఇంక్రిమెంట్: రూ.1,00,000/-

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : 21-07-2023 నుండి 27-07-2023 వరకు ఉ.11.00 గం. మరియు సా.5.00 గం. మధ్య ముందస్తు అపాయింట్‌మెంట్‌తో.

బయానా చెల్లింపు: కాబోయే బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు ఇండియన్ బ్యాంక్స్ ఆక్షన్ ప్రాపర్టీస్ ఇన్‌ఫర్మేషన్ (IBAPI) పోర్టల్ (https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp) https://ibapi.inలో తమంతట తాము నమోదు చేసుకోవలసి ఉంటుంది. బిడ్డర్ల రిజిస్ట్రేషన్ కనీసం మూడు పని దినములు పడుతుంది కనుక వేలం తేదీకి తగినంత ముందుగా బిడ్డర్లు తమంతట తాము నమోదు చేసుకోవలసి ఉంటుంది. కాబోయే బిడ్డరు, తమ బ్యాంకు అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లోని IBAPI వ్యాలెట్‌కు బయానా డిపాజిట్ దాఖలు చేయవలెను.

1. అమ్మకం యొక్క ఇతర నిబంధనలకు సంబంధించి ఏవేని స్పష్టీకరణలు లేదా తదుపరి వివరాల కోసం కాబోయే బిడ్డర్లు అధీకృత అధికారి, SBI, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్-II, హైదరాబాద్-500027, ఫోన్ నం.04029807107 వారిని సంప్రదించవచ్చును మరియు బ్యాంక్ ఆమోదిత రిజొల్యూషన్ ఏజెంట్ మెసర్స్ గుడ్‌విల్ అసోసియేట్స్, సెల్ నం. 9949901281 వారిని కూడా సంప్రదించవచ్చును మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ MSTC లిమిటెడ్ వెబ్ పోర్టల్ https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp, హెల్ప్‌లైన్ +91-033-40645207, 40609118, 40645316, 22831002, 22891401, 22891005, 22901004, 22895064, e-mail Id:helpdesk@mstcindia.co.in వారిని కూడా ఇ-వేలం తేది కంటే ముందుగా సంప్రదించవచ్చును.
2. అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (a) "http://www.sbi.co.in" (b) https://ibapi.inలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.
3. గమనిక : ఇ-వేలం తేదీకి ముందు బకాయిలను పూర్తిగా తిరిగి చెల్లించనట్లయితే పైన తెలిపిన తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకాన్ని నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/ గ్యారంటార్లకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.
4. సదరు అమ్మకం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నిర్దేశించిన నియమాలు/ నిబంధనలకు లోబడి ఉంటుంది.
5. ఇంతకుముందు ప్రతిపాదించబడిన 29.07.2023 తేదీన జరిగే వేలం పరిపాలనా కారణాల వలన విరమించబడింది.

తేది: 06.07.2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి